Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 119 | Thursday 10.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 119 | గురువారం 10. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

### భారతదేశ ఐడెంటిటీలో జైన మతం...

# కీలక పాత్ర పోషించింది



**– విక్టరీ డే పరేడ్.. ప్రధాని మోదీని ఆహ్వానించిన రష్యా**

న్యూఢిల్లీ **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.


**విక్టరీ డే పరేడ్.. ప్రధాని మోదీని ఆహ్వానించిన రష్యా :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి రష్యా నుంచి మరోసారి ఆహ్వానం అందింది. మే 9న నిర్వహించే విక్టరీ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనాలని మోదీకి క్రెమ్లిన్ ఆహ్వానం పంపింది. ఈ విషయాన్ని మిగతా 2 లో

### రచ్చ చేయడానికే...

# జగన్ నాటకాలు..


: హోంమంత్రి అనిత ఫైర్




శ్రీకాకుళం **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మాజీ సీఎం కాబట్టే జగన్మోహన్‌రెడ్డికి భద్రత ఇచ్చామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జగన్ కేవలం పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేనని చెప్పారు. వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ మాత్రమే ఆయనకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కేవలం రచ్చ చేయాలనే జగన్ నాటకాలు ఆడారని మండిపడ్డారు. మిగతా 2 లో

### డిస్టిలరీలు, మద్యం షాపులను హస్తగతం...

# చేసుకున్నారు



ఆమరావతి **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఎక్సైజ్ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. మద్య నిషేధం హామీతో అధికా... మిగతా 2 లో ...్చిన

### దేశవ్యాప్తంగా...

# భానుడి భగభగలు..

**– ఎడారి రాష్ట్రంలో అత్యధికంగా 46.4°C ఉష్ణోగ్రతలు**



న్యూఢిల్లీ **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే భారీగా నమోదవుతున్నాయి. భానుడి భగభగలకు జనాలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వృద్ధులు, పిల్లలు ఉక్కపోతకు అల్లాడిపోతున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలను మంగళవారం వేడిగాలులు వణికించాయి. దేశరాజధాని ఢిల్లీ సహా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా ఎడారి రాష్ట్రం రాజస్థాన్ లోని బార్మర్ లో దేశంలోనే అత్యధికంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అక్కడ మంగళవారం 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైటనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది సాధారణం కంటే 7.6 డిగ్రీలు ఎక్కువ అని మిగతా 2 లో

### కూటమి ప్రభుత్వం రాక్షసానందం...

# పొందుతోంది




ఆమరావతి **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైసీపీ కేడర్ వినాశనమే లక్ష్యంగా ఏపీ అధికారులు పనిచేస్తున్నారని వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి మండిపడ్డారు. అక్రమ కేసులు పెట్టి వైసీపీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మిగతా 2 లో

### పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను...

# వెనక్కి తీసుకోవాలి..



హైదరాబాద్ **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా మిగతా 2 లో

### ఇది కేవలం మా ఇల్లు కాదు...

# మా నిబద్ధతకు ప్రతీక..

**– అమరావతిలో చంద్రబాబు నూతన ఇంటి భూమిపూజ – హాజరైన నారా లోకేశ్**

**– ఇది తమ కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజన్న నారా లోకేశ్**





అమరావతి **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నూతన ఇంటి నిర్మాణానికి బుధవారం భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఇవాళ నాకు, నా కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజుగా నిలిచిపోతుంది. కోట్లాది మంది ప్రజల కలల ప్రతిరూపం రాజధాని అమరావతిలో మా కొత్త ఇంటి నిర్మాణానికి మా నాన్న చంద్రబాబు గారు భూమి పూజ చేయడాన్ని ఎంతో గర్వంగా, కృతజ్ఞతా భావంతో వీక్షించాను. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మా నాన్న ఊహించిన ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మించాలన్న కలకు ఇది పునరుజ్జీవనం. ఈ పవిత్రమైన కార్యక్రమంలో నా తల్లి భువనేశ్వరి, నా శక్తికి మూలస్తంభం నారా బ్రాహ్మణి, నా ముద్దుల కుమారుడు దేవాన్ష్ తో కలిసి పాల్గొనడం ఒక దీవెన వంటిది. ఇది మా ఇల్లు మాత్రమే కాదు... మా నిబద్ధతకు ప్రతీక. అమరావతిని మర్చిపోలేదు... దీన్ని మరింత బలంగా, మరింత పట్టుదలతో, మిగతా 2 లో

# సంపాదకీయం

## ప్రమాదంలో ఆరోగ్యం....

అపోలో హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025' నివేదిక రూపొందించింది. ఎలాంటి లక్షణాలు లేకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయని పేర్కొంది. లక్షణాలు లేనప్పటికీ 26% మందికి హైబీపీ, 23% మంది మధుమేహంతో బాధపడుతున్నారు.అపోలో హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి పైగా నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025 నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ఆధారంగా 'ఆరోగ్యా?న్ని మీ ప్రాధాన్యతగా మలుచుకోండి' అనే స్పష్టమైన సందేశం ఇచ్చింది. అపోలో నివేదిక ప్రకారం చాలా మందిలో ఎలాంటి లక్షణాలు కనిపించనప్పటికీ దీర్ఘకాలిక అనారోగ్య స్థితిని కలిగి ఉంటున్నారని పేర్కొంది. ఎలాంటి లక్షణాలు లేకున్నప్పటికీ 26 % మంది హైపర్‌టెన్షన్ కలిగి ఉంటే, 23% మంది మధుమేహం కలిగి ఉన్నారని గుర్తించింది.ఒకప్పుడు మద్యం తాగే వారికి మాత్రమే వచ్చే ఫ్యాటీ లివర్ ఇప్పుడు ఊబకాయం, మధుమేహం, రక్తపోటుతో ముడిపడిన ఆరోగ్య సమస్యగా మారింది. 257,199 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా... ఆశ్చర్యకరంగా 65% మందికి ఫ్యాటీ లివర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. కాగా వారిలో 85% మంది మద్యం సేవించనివారు కావడం గమనార్హం. సగానికి పైగా సాధారణ రక్త పరీక్షలు -అంటే సంప్రదాయ రోగ నిర్ధారణ పరీక్షలు మాత్రమే సమగ్ర వ్యాధి నిర్ధారణకు సరిపోవు.హెచ్‌ఓఎన్ నివేదిక 2025 ప్రకారం మెనోపాజ్ తర్వాత మహిళలకు ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. మెనోపాజ్ కు ముందు మధుమేహం 14% మందిలో కనిపిస్తే ఆ తరువాత కాలంలో 40%కి పెరుగుతున్నాయి. ఊబకాయం కేసులు 76% నుండి 86%కి పెరిగాయి. ఫ్యాటీ లివర్ ప్రాబల్యం 54% నుండి 70%కి పెరిగింది. ఈ మార్పులు మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యంపై హార్మోన్ల మార్పులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నివేదిక పేర్కొంది. మెనోపాజ్ కు చేరుకుంటున్న మహిళలకు చురుకైన, వ్యక్తిగత ఆరోగ్య ప్రణాళిక పాటించాలని ఈ నివేదిక చెబుతోంది.విద్యార్థులలో ఊబకాయం వేగంగా పెరుగుతోంది. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఈ నివేదిక ప్రకారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో 8% మంది ఇప్పటికే అధిక బరువు లేదా ఊబకాయంతో ఉన్నారు. ఇది ప్రారంభ సూచిక మాత్రమే. కౌమారదశలో ఊబకాయ గణనీయంగా పెరుగుతుంది. ఈ సమస్య కళాశాల విద్యార్థులలో 28% కనిపిస్తోంది. జీవనశైలి, ఆహార మార్పుల ప్రభావాన్ని ఇది తెలియజేస్తుంది. అదనంగా, కళాశాల విద్యార్థులలో 19% మంది ప్రీ-హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు కనుగొన్నారు. గతంలో గుర్తించిన దానికంటే చాలా ముందుగానే నాన్-కమ్యూనికబుల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి.అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీత రెడ్డి మాట్లాడుతూ, "హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 నివేదిక మనం పరిష్కరించాల్సిన కీలకమైన సమస్యలను, ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, బాల్య ఊబకాయానికి సంబంధించిన సమస్యలను వెల్లడిస్తుంది. మెనోపాజ్ తర్వాత జీవక్రియ ప్రమాదాల పెరుగుదల మనకు సాధారణ ఆరోగ్య పరీక్షల కంటే మరింత ఎక్కువ అవసరమనే దానికి స్పష్టమైన సూచిక. మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. మహిళలకు వారి ఆరోగ్య ప్రయాణంలోని ప్రతి దశలోనూ మద్దతును అందిస్తున్నాము. పిల్లలలో పెరుగుతున్న ఊబకాయం, ప్రీ-హైపర్‌టెన్షన్ రేట్లను కూడా ఈ నివేదిక నొక్కి చెబుతుంది. ఇది చాలా ఆందోళన కలిగిస్తుంది. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు, త్వరగా చర్య తీసుకోవాల్సిన సంకేతాలు. ఒక మార్గదర్శక సంస్థగా, దేశవ్యాప్తంగా వ్యక్తుల జీవితాల్లో, సామాజిక పరంగా మార్పు తీసుకురావాలని అపోలో నిశ్చయించుకుంది" అని అన్నారు.రక్తపోటు నిశ్శబ్దమైనదే కానీ నిత్య ప్రమాదంగా మారుతోంది. 2024లో సుమారు 4,50,000 మంది వ్యక్తులను పరీక్షించగా, వారిలో 26% మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, ఎటువంటి లక్షణాలు లేకుండా ఉన్నారని అపోలో నివేదిక తేలింది. భారతదేశంలో హృదయ సంబంధిత వ్యాధుల భారానికి అధిక రక్తపోటు కీలక తోడ్పాటుదారునిగా నిలుస్తుంది. దీనికి సరైన చికిత్స అందడంలేదు. రక్తపోటుపై మరింత అవగాహన కల్పించాలని ఈ నివేదిక కోరుతుంది. బీపీ ఆరోగ్య సంరక్షణ ప్రక్రియలో ఒక సాధారణ భాగంగా చేయాలని పేర్కొంది.ఎలాంటి లక్షణాలు లేకుండా కరోనరీ కాల్షియం స్కోరింగ్ చేయించుకున్న వ్యక్తులలో 46% మందికి రక్త నాళాలలో కాల్షియం పేరుకుపోవటం కనిపించింది, అది అథెరోస్క్లెరోసిస్ తొలి సంకేతం. వీరిలో 25% మందికి అబ్స్ట్రక్టివ్ కరోనరీ ఆర్టరీ వ్యాధి ఉంది. ఆందోళనకరమైన అంశమేమిటంటే, రక్త నాళాలలో కాల్షియం అధికంగా ఉన్నవారిలో 2.5% మంది 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు. ముందస్తుగా ప్రమాదాన్ని గుర్తించడానికి కాల్షియం స్కోరింగ్, సీటీ యాంజియోగ్రఫీ వంటి అధునాతన ఇమేజింగ్ పద్ధతుల ప్రాముఖ్యతను ఈ గణాంకాలు మరింతగా వెల్లడిస్తున్నాయి. ప్రతి నలుగురిలో ఒకరికి గుండె సమస్యలు ఉన్నట్లు గుర్తించింది.భారతదేశ ప్రజారోగ్యంలో మానసిక ఆరోగ్యం చాలా కాలంగా చర్చనీయాంశంగా ఉంది. కానీ తాజా డేటా దీనిపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తుంది. ఖఊఖీ-9 స్కేల్ ఉపయోగించి డిప్రెషన్ కోసం పరీక్షించిన 47,424 మంది వ్యక్తులలో, 7% మంది మహిళలు, 5% మంది పురుషులు క్లినికల్ గా డిప్రెషన్ సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ భారం మధ్య వయస్కులలో (40?55) గరిష్ట స్థాయిలో కనిపించింది. ఈ గణాంకాలు పెరుగుతున్న సమస్యను మాత్రమే కాకుండా, ముందస్తు జోక్యానికి ఆటంకం కలిగించే లోతైన సామాజిక అపోహలను కూడా వెల్లడిస్తున్నాయి. సాధారణ ఆరోగ్య పరీక్షలలో సమగ్ర మానసిక ఆరోగ్య అంచనాలు, డిజిటల్ మానసిక ఆరోగ్య వేదికల విస్తృత ఉపయోగం, సానుకూల, సకాలంలో సంరక్షణను అందించడానికి సామాజిక స్థాయి అవగాహన కోసం అపోలో హాస్పిటల్స్ ప్రచారం చేస్తోంది.అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా విస్మరించరాని నిద్రలేమి ది హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 నివేదిక ఆశ్చర్యకరమైన ధోరణిని వెల్లడిస్తుంది. ప్రతి నలుగురు భారతీయులలో ఒకరు అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా (ఌూం) ప్రమాదానికి అధిక చేరువలో ఉన్నారు. ఇది ఊబకాయం, హృదయ సంబంధ వ్యాధులు, పగటిపూట అలసటతో దగ్గరి సంబంధం ఉన్న సమస్య. దాదాపు 53,000 మంది వ్యక్తులపై నిర్వహించిన పరీక్షల ఆధారంగా, 33% మంది పురుషులు, 10% మంది స్త్రీలను అధిక ప్రమాద స్థాయికి దగ్గరగా ఉన్న వ్యక్తులుగా గుర్తించారు. వయస్సుతో పాటు ప్రమాద స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఇది 55 ఏళ్లు పైబడిన 68% మంది పురుషులు, 22% మంది స్త్రీలను ప్రభావితం చేస్తుంది. అధిక ప్రాబల్యం ఉన్నప్పటికీ, ఌూం నిర్ధారణ తక్కువగానే ఉంది. తరచుగా సాధారణ అలసట లేదా ఒత్తిడిగా తప్పుగా భావిస్తున్నారు. జీవక్రియ పరీక్షలలో సాధారణ నిద్ర ప్రమాద అంచనాలు, ఌూం లక్షణాల గురించి విస్తృత స్థాయిలో ప్రజా అవగాహన, నివారణ సంరక్షణకు అత్యంత కీలకంగా నిద్రను గుర్తిస్తూ ఆఫీస్ వెల్‌నెస్ కార్యక్రమాలకు అపోలో పిలుపునిస్తోంది.2024లో గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణకు సగటు వయస్సు 49 సంవత్సరాలు, రొమ్ము క్యాన్సర్‌కు 57 సంవత్సరాలు, ఊపిరితిత్తుల క్యాన్సర్ 61 సంవత్సరాలుగా ఉంది. పట్టణ, గ్రామీణ జనాభాలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, అవగాహన మెరుగుపరచడం కోసం వయస్సు పరిమితిని తగ్గించాలని నివేదిక సూచించింది.భారతదేశ ఆరోగ్య సంరక్షణ విధానంలో చికిత్స నుంచి నివారణకు, లక్షణాల నుంచి డేటా ఆధారిత వరకూ ఒక నమూనా మార్పు కోసం ప్రచారం చేయటం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రోహెల్త్ ప్రోగ్రామ్ అధునాతన రోగ నిర్ధారణలు, నిపుణులైన వైద్యుల ద్వారా వెల్నెస్‌కు మార్గనిర్దేశనం, ఏఐ- ఆధారిత ప్రిడిక్టివ్ రిస్క్ స్కోర్‌లు, వ్యక్తిగత ఆరోగ్య ప్రోత్సాహకాలు, ముందస్తు జోక్యాలను మిళితం చేయటం ద్వారా దాని ప్రభావాన్ని నిరూపించింది. ఈ కార్యక్రమం కీలకమైన ఆరోగ్య కొలమానాలను వాస్తవ సమయంలో ఒడిసి పడుతుంది.

## దేశవ్యాప్తంగా...



పేర్కొంది. బార్మర్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జైసల్మేర్‌లో 45 డిగ్రీల సెల్సియస్, చిత్తోర్‌గఢ్‌లో 44.5 డిగ్రీల సెల్సియస్, బికనీర్‌లో 44.4 డిగ్రీల సెల్సియస్, గంగానగర్‌లో 44.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆయా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 7 నుంచి 9 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ అని ఐఎండీ తెలిపింది. ఇక దేశరాజధాని ఢిల్లీలోని ప్రాథమిక వాతావరణ కేంద్రం సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధానిలో ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. సోమవారం సఫ్దర్‌జంగ్‌లో ఉష్ణోగ్రతలు 40.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు ఐఎండీ పేర్కొంది. ఇది సాధారణం కంటే 5.1 డిగ్రీలు ఎక్కువ. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మొత్తం 27 స్టేషన్లలో 43 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. వాటిలో కనీసం 19 స్టేషన్లలో వేడిగాలులు నుండి తీవ్రమైన వేడిగాలులు నమోదైనట్లు పేర్కొంది. మరోవైపు గుజరాత్‌లోని సురేంద్ర నగర్‌లో 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజ్‌కోట్‌లో 44 డిగ్రీల సెల్సియస్, అమ్రేలిలో 43.8 డిగ్రీల సెల్సియస్, మహువ, కాండ్లాలో 43.4 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మహువలో సాధారణం కంటే 8.3 డిగ్రీలు ఎక్కువ అని ఐంఎడీ పేర్కొంది. మహారాష్ట్రలోని అకోలాలో 44.1 డిగ్రీల సెల్సియస్, నందూర్‌బార్‌లో 43.5 డిగ్రీల సెల్సియస్, జల్గావ్‌లో 43.3 డిగ్రీల సెల్సియస్, అమరావతిలో 43 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని గుణ, రత్లామ్‌లలో ఉష్ణోగ్రతలు వరుసగా 43.4, 43.2 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి. ఏప్రిల్ 10, 11 తేదీల్లో గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వేడిగాలుల పరిస్థితుల నుంచి ఉపశమనం లభించొచ్చని ఐఎండీ అంచనా వేసింది.

## పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను...

దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.

**ఆడపడుచులకు భరించలేని భారం :**

ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు.

**పెట్రోల్ గ్యాస్ ధరల పెంపు వలన పేద ప్రజల జేబులు ఖాళీ :**

గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నెన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం "మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్"గా మారిందని విమర్శించారు.

**కోట్లాది ప్రజల తరపున.. :**

మోడీ చెప్పిన "అచ్చే దిన్" అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు.

**సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలి.. :**

ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీఆర్ ఊచించారు.

## ఇది కేవలం మా ఇల్లు కాదు...





మరింత అందంగా పునర్ నిర్మిస్తున్నాం. మన రాజధాని మళ్లీ పునరుజ్జీవం పొందుతోంది... అలాగే మన ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి కూడా దూసుకుపోతోంది" అంటూ లోకేశ్ పేర్కొన్నారు.

## 27 న ఛలో వరంగల్ సభను...

# విజయవంతం చేయాలి

మహబూబ్ నగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో పార్టీ రజతోత్సవ సభ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో కలిసి వాల్ రైటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటైన పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్లు రాష్ట్రం సర్వోతోముఖాభివృద్ధి జరిగిందన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న సమయంలోనే కేసీఆర్ తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యిందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలపైన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని, ప్రభుత్వాన్ని నిలదీస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 27 న వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపు ఇచ్చారు. షాద్ నగర్ మాజీ శాసన సభ్యులు అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రాజకీయంగానే తెలంగాణ వస్తుందనే ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీ పెట్టి గాంధేయ పద్దతిలో కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణను సాధించారని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సాయిలు యాదవు, గిరిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, శ్రీకాంత్ రెడ్డి, శరత్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.




## డిస్టిలరీలు, మద్యం షాపులను హస్తగతం...



లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారని చెప్పారు. కొత్త ఎక్సైజ్ పాలసీ పేరుతో వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని దుయ్యబట్టారు. తిరుపతిలో పద్మావతి యూనివర్సిటీలో నిర్వహించిన ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.డిస్టిలరీల దగ్గర నుంచి మద్యం షాపుల వరకు మొత్తం హస్తగతం చేసుకున్నారని రవీంద్ర మండిపడ్డారు. జే బ్రాండ్ మద్యంతో లివర్, కిడ్నీ సమస్యలతో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీకి శ్రీకారం చుట్టిందని చెప్పారు. డ్రా నిర్వహించి అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాలను కేటాయించామని తెలిపారు. గంజాయి నిర్మూలనకు ఈగిల్ టీమ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు.

## కూటమి ప్రభుత్వం రాక్షసానందం...

రాక్షసానందం పొందుతోందని అన్నారు. అన్నీ గుర్తు పెట్టుకుంటామని, అందరినీ గుర్తు పెట్టుకుంటామని... అక్రమ కేసులు పెడుతూ, వేధింపులకు గురి చేస్తున్న ఎవరినీ ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాను కడపలో అవినాశ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినాశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అంజాద్ బాషాను అవినాశ్ పరామర్శించారు. తీవ్రవాది మాదిరి అహ్మద్ బాషాను ముంబైకి వెళ్లి తీసుకొచ్చారని మండిపడ్డారు. అహ్మద్ బాషాను అరెస్ట్ చేసిన తర్వాత టీడీపీ నేతలు సంబరాలు చేసుకోవడం దారుణమని అన్నారు. తప్పుడు కేసు పెట్టి అహ్మద్ ను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కడపలో టీడీపీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.

## రచ్చ చేయడానికే...

ముందు సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నహెలికాప్టర్ .. పదినిమిషాల తర్వాత ఎలా గాలిలోకి ఎగిరిందని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో వైసీపీ నేతలు కావాలని నాటకాలు ఆడారని విమర్శించారు. ఇవాళ(బధవారం) విజయనగరం, మన్యం , శ్రీకాకుళం జిల్లా పోలీసు అధికారులతో హోంమంత్రి అనిత రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు.ఇన్వెస్టిగేషన్‌లో సాంకేతికత వినియోగిస్తున్నామని తెలిపారు. ఎక్కడ గ్యాప్స్ లేకుండా చర్యలు చేపడుతున్నామని హోంమంత్రి అనిత చెప్పారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్‌లో ఉందని హోంమంత్రి అనిత అన్నారు. శ్రీకాకుళంలో నాలుగు కోట్ల ప్రాపర్టీని రికవరీ చేశామని తెలిపారు. పాడేరు, మన్యం వంటి ప్రాంతాల్లో గంజాయి సాగుని నివారించామని చెప్పారు. మాదకద్రవ్యాల కేసుల్లో మూలాలు కనుక్కొని, ఆస్తులు జప్తు చేస్తున్నామని అన్నారు. గంజాయి సాగు, స్మగ్లింగ్, కొనుగోలు చేసిన వారిపై పీడీ యాక్ట్ పెడుతున్నామని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఫోక్సో కేసుల్లో బెయిల్ లేకుండా , శిక్ష పడేలా చూస్తున్నామని అన్నారు. డ్రోన్, సీసీ కెమెరాలు ఉపయోగిస్తూ నేరస్తులను పట్టుకుంటున్నామని చెప్పారు. ఈగల్ టీమ్, సంకల్ప ప్రోగ్రాం తీసుకుంటున్నామని అన్నారు. యాక్టివ్ రౌడీ షీటర్లపై నిఘా ఉంచామన్నారు. స్కూళ్ల వద్ద కూడా ఈగల్ టీమ్ ఏర్పాటు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సైబర్ క్రైమ్ స్టేషన్ జిల్లాకు ఒక స్టేషన్ పెట్టాలని అనుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

**కేన్సర్ బాధితురాలు లతశ్రీ ఇంటికి హోంమంత్రి అనిత :**

కేన్సర్ బాధితురాలు లతశ్రీ ఇంటికి హోంమంత్రి అనిత బుధవారం నాడు వెళ్లారు. ఇటీవల హోంమంత్రికి వీడియో కాల్ చేసి తమను కలవాలని ఉందని శ్రీకాకుళానికి చెందిన లతశ్రీ చెప్పారు. ధైర్యంగా ఉండండి... త్వరలో మిమ్మల్ని కలుస్తానని హోంమంత్రి అనిత హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా కేన్సర్ పేషెంట్ లత శ్రీ ఇంటికి హోం మంత్రి అనిత వెళ్లారు.

## భారతదేశ ఐడెంటిటీలో జైన మతం...



ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఆండ్రీ రుడెంకో వెల్లడించారు. రెండో ప్రపంచయుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా ఏటా మే 9న రష్యా విక్టరీ డే పరేడ్ నిర్వహిస్తుంది. జర్మనీపై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రష్యా ఏర్పాట్లు చేస్తోంది. ఇక ఈ వేడుకల్లో పాల్గొనాలని రష్యా తన మిత్రదేశాలకు ఆహ్వానం పంపుతోంది. ఇందులో భాగంగానే ప్రధాని మోదీకి కూడా ఆహ్వానం పంపింది. విక్టరీ డే వేడుకలకు ప్రధాని మోదీ హాజరవుతారని తాము ఆశిస్తున్నట్లు ఆండ్రీ రుడెంకో తెలిపారు. కాగా, గతేడాది జూలైలో ప్రధాని మోదీ రష్యా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటించారు. గత పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ను భారత్ సందర్శించాలని ఆహ్వానించారు. మోదీ ఆహ్వానాన్ని పుతిన్ కూడా అంగీకరించారు. అయితే, తేదీలు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. 'పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. మోదీ ఆహ్వానాన్ని ఆయన అంగీకరించారు. గతేడాది మోదీ మాస్కోలో పర్యటించారు.. ఇప్పుడు మా వంతు' అని రష్యా రాయబార కార్యాలయం గత నెల వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక పుతిన్, మోదీలు తరచూ ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారు. వివిధ అంశాలపై సంభాషించుకుంటున్నారు. అంతేకాదు పలు అంతర్జాతీయ వేదికలపై కూడా ఇరువురు నేతలు సమావేశమవుతున్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా .....
## పూజా కార్యక్రమం




వెదురు కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 09:మన పెరుమాళ్ళపల్లి గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి దానిలో భాగంగా ఈరోజు బోడి రెడ్డి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పూజ జరుగుతుంది రేపటి రోజు పూజా కార్యక్రమం కానాల జయరామిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతుంది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.....
## కమిటీ చైర్మన్ గా ఆమూరి రాజేష్



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 09: పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమిటీ చైర్మన్ గా కల్లూరు కు చెందిన వ్యాపారవేత్త ఆమూరి రాజేష్ ను నియమించారు. ఈ మేరకు డి ఎం హెచ్ ఓ ఉత్తర్వులు జారీ చేశారు. పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆమూరి రాజేష్ కు నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమూరి రాజేష్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన చల్లా రామచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.. ఆమూరి రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అందరి సహకారంతో కృషిచేస్తూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ముందుంటానని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.....
## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 09: పులిచెర్ల మండలం కొత్తపేటకు చెందిన మండల కో ఆప్షన్ సభ్యులు సైపుల్లా . కుమారుడి వివాహం ఇటీవల జరిగింది ఈ నేపథ్యంలో మాజీ మంత్రి. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. బుధవారం సైపుల్ల. స్వగృహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పులిచెర్ల మండలంలోని పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



సదుం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 09: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని పులిచెర్ల ప్రాజెక్టు ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ మల్లేశ్వరి అన్నారు. సదుం మండలం బూరగ మంద సచివాలయ పరిధిలో అంగన్వాడి పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ బాలింతలు గర్భవతులు సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాలతో కూడిన పోషక పదార్థాలు ఆకుకూరలు తీసుకోవాలని అన్నారు నిర్భవతులు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు పాటిస్తూ పోషక ఆహారం కలిగిన పదార్థాలను సేకరించాలన్నారు. గర్భవతిగా ఉన్నప్పటి నుంచి పుట్టిన బిడ్డ రెండు సంవత్సరాల వరకు తల్లి మంచి పోషక పదార్థాలు సేకరించి బిడ్డకు తల్లిపాలు అందిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు,అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 55వ .....
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 09: అన్నమయ్య జిల్లా పీలేరులో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత తేజ. ఆధ్వర్యంలో జెండా ఎగరేసి ఎన్ ఎస్ యు ఐ వ్యవస్థాపకురాలు స్వర్గీయ మాజీ ప్రధా నమంత్రి ఇందిరాగాంధీకి నివాళులర్పిం చారు అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ నియోజక వర్గ నాయకులు లోకేష్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



### సమాజంలో అందరికీ........
# ఆదర్శ పురోహితులు రాజశేఖర్ దీక్షితులు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 09: నేటి సమాజంలో బ్రాహ్మణ వ్యవస్థకు. గౌరవం. గుర్తింపు ఉన్న వివాహ వ్యవస్థలో. బ్రాహ్మణ వధూవరులు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఉన్నది ముఖ్యంగా పురోహితులకు పెళ్లి అనేది ఒక పెద్ద సమస్యగా మారింది. ఉద్యోగం.. మంచి ఆదాయం ..అందం. గౌరవనీయమైన కుటుంబం ఉన్న పెళ్లి కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది వయసు మీరుతున్న పెళ్లి కాకుండా ఎంతో మంది పురోహితులు కాలం వెళ్లదీస్తున్నారు అయితే చిత్తూరు జిల్లా పులిచెర్లకు చెందిన ప్రధాన అర్చకులు వేద పండితులు పురోహిత్ బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు రాజశేఖర్ దీక్షితులు నేటి పురోహిత వ్యవస్థలో ఆదర్శంగా నిలుస్తున్నారు అర్చకులు రాజశేఖర్ దీక్షితులకు ఏకైక కుమార్తె రోచన భరద్వాజ్.. ఆర్థిక బలం.. అంగ బలం ఉన్న రాజశేఖర్ దీక్షితులు అందరిలాగా ఉద్యోగం చేసే వరుడు కావాలని కోరుకోకుండా పురోహిత వ్యవస్థకు బలం చేకూర్చాలని ఆశించి తన కుమార్తెను చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం తుమ్మశి. గ్రామానికి చెందిన వేద పండితులు లక్ష్మీకాంత్. లత దంపతుల ఏకైక కుమారుడు పురోహితులు. ఆత్రేయకాంత్ తో వివాహం జరిపిస్తున్నారు ఈ నూతన జంట వివాహం ఈనెల 10వ తేదీ గురువారం శాంతిపురంలోని. ఈ ఎన్.ఆర్ కళ్యాణమండపంలో అంగరంగ వైభవంగా జరిగే విధంగా ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు ఏర్పాటు చేస్తున్నారు. ఇలా రాజశేఖర్ దీక్షితులు అందరికీ ఆదర్శంగా ముఖ్యంగా పురోహిత తల్లిదండ్రులకు మార్గదర్శిగా నిలుస్తున్నారు.

# తెదేపా పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటా
## పుంగనూరు ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి రెడ్డి

కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 09:తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటానని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామ చంద్రారెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో బుధవారం టిడిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లోచల్లా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఎన్ని అక్రమ కేసులు పెట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను జైలుకు పంపించిన కూడా అహర్నిశలు నిరంతరం కష్టపడి రాష్ట్రంలో ఒక అరాచక శక్తిగా ఎది గిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నీ దీటుగా ఎదుర్కొని వారి రౌడీయిజాలకు భయప డకుండా పార్టీకి కష్టపడినప్రతిఒక్క తెలుగు దేశం పార్టీ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.పుంగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఓడిన నియోజకవర్గంలో కార్యకర్తలు పోరాడినట్లు ఎక్కడ పోరాడ లేదని అన్నారు.ఏ కార్యకర్త కూడా నేను ఓడిపోయానని బాధపడాల్సిన అవసరం లేదని తొందరలోనే లోకల్ బాడీ ఎన్నికలు జరగనున్నాయి కార్యకర్తలు అందరూ ఏక తాటిపై ఉండి పార్టీకి అహర్నిశలు కష్టపడి న కార్యకర్తలకు సర్పంచులుగా,ఎంపీపీలు, జడ్పీటీసీలు,ఎంపీటీసీలు కావాలనేది నా కోరిక అన్నారు.రాబోవు లోకల్ బాడీ ఎన్ని కల్లో 99% కూటమి ప్రభుత్వమే గెలవాలని ఆ దిశగా అడుగులు వేయాలని కార్యకర్త లకు



పిలుపునిచ్చారు.ఎన్నికల్లో చెప్పిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి ప్రతి కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా మన నాయకుడు చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుం టున్నారని కార్యకర్తలకు తెలిపారు. అనం తరం టిడిపి సభ్యత నమోదు కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పులి చెర్ల రొంపిచర్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీపీపీ మోడల్ లో పలమనేరు బస్టాండ్ అభివృద్ధి

### నూతన హంగులతో నిర్మాణానికి ప్రణాళికలు-షాపింగ్ రూములతో పాటు పెరగనున్న ఫ్లాట్ ఫామ్ లు
### మరిన్ని బస్సు సర్వేసుల పునరుద్దరణ-ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్09:పలమనేరు ఆర్టీసీ బస్టాండు రూపు రేఖలు మారనున్నాయి.ఇక్కడి ప్రయాణికుల రద్దీ ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి చొరవతో ప్రభుత్వం ఈ బస్టాండ్ ను పీపీపీ(ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేట్) విధానం ద్వారా అభివృద్ధి చేసేం దుకు ఎంపిక చేసింది. ఈ విధానం ద్వారా ప్రస్తుత బస్టాండ్ దశ, దిశ మారడమే గాక ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగానూ నిల వనుంది. ప్రస్తుతం ఇక్కడ నాలుగు ఫ్లాట్ ఫాంలు మాత్రమే కలిగి ఉండడంతో ప్రయా ణికుల రద్దీ తో ఏమాత్రం సరిపోవడంలేదు. దీనికి తోడు గత ప్రభుత్వంలో దాదాపు 13 సర్వీసులను అప్పటి ప్రజా ప్రతినిధులు ఇతర ప్రాంతాలకు తరలించడంతో ఎంతో ప్రాశస్త్యం ఉన్న డిపో మరియు బస్టాండ్ లు వెలవెల పోయే పరిస్థితికి చేరింది. ఇలా ఉండగా కూటమి ప్రభుత్వం అధికారం చేప ట్టిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి డిపో పూర్వ వైభవానికి పూనుకున్నా రు. అందులో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన రెండు మూడు నెలల్లోనే నూతన సర్వీసుల ను ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా ప్రస్తుతం



బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. పీపీపీ విధానం ద్వారా బస్టాండ్లో సుమారు పది ఫ్లాట్ ఫాం ల ఏర్పాటుతో పాటు షాపింగ్ గదుల నిర్మా ణం ప్రయాణికులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా నిర్మాణం చేప ట్టేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం లో డిపో మేనేజర్ స్వామి, సిబ్బందితో కలసి ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రయాణికులకు ఏమాత్రం ఇబ్బంది, లేకుం డా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆ కోణంలో ప్రణాకలు రూపోందించాలని అధి కారులకు ఆయన సూచించారు. ఇక్కడి నుంచి తరలించిన బస్సు సర్వీసులు త్వర లోనే తిరిగి పునరుద్దరించేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఎలా ఉండగా రేపు బైరెడ్డిపల్లి మండలంలోని తీర్థం- దాసర్ల పల్లె సర్వీసును ప్రారంభించినట్లు ఈ సంద ర్భంగా వారు పేర్కొన్నారు. ఏదేమైనా పీపీ పీ విధానంలో పలమనేరు బస్టాండుకు మహర్దశ రానుంది.

# వీకోట లో వైన్ షాపులు వద్దు సార్... అంటున్న షాప్ యజమానులు.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 09:వీకోట మండలంలోని ప్రభుత్వ మద్యం దుకాణాల వ్యాపారాలు ఏమాత్రం జరగ డంలేదని మద్యం షాపులు యజమానులు లబో దిబోమంటున్నారు. వీకోట పట్టణాని కి ఆనుకొని ఉన్నటువంటి కర్ణాటక మద్యం షాపుల వలన వీకోటాలో పూర్తిగా వ్యాపా రాలు తగ్గిపోయా యని మరియు కర్ణాటక లోని మద్యం వీకోట మండలంలో విచ్చల విడిగా వాడుతున్నారని కావున వీకోట లోని మద్యం షాపులలో వ్యాపారం రోజు రోజుకు పడిపోయి షాపు యజమా నులకు అపార నష్టం వాటిల్లుతుంద ని,దీనిపై ఎక్సైజ్ శాఖ సిఐ భాగ్యలక్ష్మి కు ఎన్నిసార్లు చెప్పినా ఏమాత్రం పట్టించుకోకుండా, కర్ణా టక మధ్యమను కట్టడి చేయలేక పోతు న్నారని కావున మాకు అపారమైన నష్టం వాటిల్లుతున్న అందువలన మద్యం షాపు లను మూసివేసే పరిస్థితి దాపురించిందని ఆంధ్ర రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రాకు మద్యం దుకాణాల యజమా నులు వినతి పత్రం అందజేసి తమ ఆవే దన వ్యక్తపరిచినారు. కారణం వీకోట ప్రాంతం మూడు రాష్ట్రాల కూడలిలో ఉన్నందువలన కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి ఎక్కువ మద్యం వీకోట మండలంలో ప్రజలు వాడుతున్న సంబం ధిత శాఖ అధికారులు ఏమాత్రం పట్టించు కోకుండా మాకు నష్టం వాటిలో విధంగా ఉన్నందువలన షాపులను పూర్తిగా మూ యవలసి వస్తుందని తెలియజేసినారు. ఇది ఇలా ఉండగా ఈడిగా కోటా కింద ఇచ్చిన వైన్ షాపును వాళ్లకు నిర్దేశించిన ప్రదేశం కాకుండా వేరే ప్రదేశంలో షాపును నిర్వహించడానికి సంబంధిత శాఖ అధి కారులు మామూ లాలు తీసుకొని వారికి సహకరించారని ఆవేదన వ్యక్తం చేసినారు. మండలంలో మద్యం వ్యాపారాలు ఇలాగే కొనసాగితే షాపు యజమానులైన మాకే ఆత్మహత్యల శరణ్యమని వైన్ షాప్ యజ మానులు ఎక్సైజ్ శాఖ మినిస్టర్ కొల్లు రవీంద్ర ముందర ఆవేదన వ్యక్తం చేసినారు.

## తహసీల్దార్ ని సన్మానించిన.....
## టీడీపీ నాయకులు



బుచ్చినాయుడు కండ్రిగ,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 09:తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం తహసిల్దారుగా బాధ్యత చేపట్టి న శ్రీదేవి ని కలిసి ఘనంగా స్వాగతంపలికి, తెలుగుదేశం పార్టీ తరపున సాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మనోహర్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు విభాగం కార్యదర్శి రమ ణయ్య యాదవ్, తిరుపతి పార్లమెంట్ టిఎన్ టి యు సి ఉపాధ్యక్షులు సత్యనారా యణ,యూనిట్ ఫోర్ ఇంచార్జ్ మునేయ్య, మోహన్ యాదవ్, పార్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆదిశేషయ్య, మండల ఐటిడిపి కోఆర్డినేటర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలను పరిష్కరించండి
## సర్పంచ్ హబీబ్ బాషా



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 09: అన్నమయ్య జిల్లా పీలేరు వేసవిలో తాగు నీటి సమస్య పై ప్రజల నుంచి పళ్ళు ఫిర్యా దులు అందుతున్నాయని పట్టణంలోని తాగునీటి సమస్య రాకుండా చూడాల న్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వాటర్ మ్యాన్లు ఎలక్ట్రి షన్లు పారిశుధ్య కార్మికులకు సమావేశం నిర్వహించారు బోర్లలో నీటిమట్టం తగ్గ తుందని గేటు వాలు పైప్ లైన్ లీకేజీలు మరమ్మతు పనులు చేపట్టి నాలుగు రోజు లకు ఒకసారి తాగునీరు అందించాలని కోరారు,ఈ సమావేశంలో వార్డు మెంబర్లు శ్రీనాథ్ రెడ్డి వెంకటరమణారెడ్డి పరమేష్ అభి ద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి దారిని ఆక్రమించేశారు
## న్యాయం చేయండి -ఎస్టీల ఆవేదన



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 09:అన్నమయ్య జిల్లా పీలేరు తమ ఇంటికి దారి లేకుండా ఆక్రమించే సారని పీలేరు మండలం జాండ్ల పంచాయితీ నల్లగుట్టపల్లె తండాకు చెందిన లేట్ శ్రీరాములు నాయక్ భార్య పార్వతి బుధవారం పీలేరు తాసిల్దా ర్ భీమేశ్వరరావుకు ఫిర్యాదు చేసింది, ఈ ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ఇదే గ్రామానికి చెందిన పార్వతికి వారస త్వంగా సర్వేనెంబర్ 227/17 నాలుగు సెంట్లు ఇంటి స్థలం ఉంది ఇది ఇలా ఉంటే పార్వతి గత కొన్ని నెలలుగా బ్రతుకు తెరువు నిమిత్తం వేరే ఊరికి వెళ్ళింది కొంతకాలానికి స్వగ్రామం వచ్చి చూడగా తమ ఇంటికి అడ్డంగా దారులేకుండా రాతి కూసాలు ఏర్పాటు చేసి దారి లేకుండా చేసి ఉండడాన్ని ఆమె గుర్తించింది ఇదే గ్రామా నికి చెందిన రాజా రామ్మోహన్ రెడ్డి, అనే ఇతను 2019 లో ఇలా ఆక్రమణకు పాల్ప డుతుండగా అప్పటి రెవిన్యూ అధికారులు అడ్డుకోవడంతో మిన్న ఉండిపోయాడు కొన్ని నెలల అనంతరం తిరిగి ఆక్రమణలు పాల్పడుతూ వచ్చాడు అంతేకాకుండా తండావాసులు ఏర్పాటు చేసుకున్న స్థిర నివాసాలకు సైతం దారి లేకుండా చేసి రాతి కోసం ఏర్పాటు చేశాడు దీంతో తండా వాసులు స్థిర నివాసాలకు వెళ్లే దానికి దారి లేక ఇబ్బంది పడాల్సి వస్తోందని వాపోతు న్నారు. ఫిర్యాదులు పరిశీలించిన తహసిల్దార్ పరిశీలించి న్యాయం చేస్తామని చెప్పారు.

## వేసవి లో గర్భిణీలు......
## బాలింతలు అప్రమత్తంగా ఉండాలి..
### డాక్టర్ గౌరీ

ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 09:వేసవిలో గర్భిణీలు బాలింతలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మరి మాకులపల్లి ప్రాథమిక వైద్యాధికారి గౌరీ అన్నారు. బుధ వారం ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం సందర్భంగా డాక్టర్ గౌరీ ఆధ్వర్యంలో గర్భవతులందరిని పరీక్షించి, వైద్య సేవలు అందించారు. ఈ వేసవిలో గర్భవతులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే రోజుకు కనీసం 6 లీటర్ల నీళ్లు తీసుకోవాలని, మధ్యాహ్నం 11 తర్వాత మూడు గంటలకు మధ్య గర్భిణీ స్త్రీలు బయట సంచారించకూడదని తెలిపారు. మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి నటువంటి గర్భిణీ స్త్రీలు అందరికీ కావలసి న రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ కేశవ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కేశవ రెడ్డి,రెడ్ క్రాస్ అధ్యక్షు లు గర్భవతులందరికీ ఉచితంగా అన్నదా న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గంగాధర నెల్లూరు రెడ్ క్రాస్ ఇంచార్జ్ పాపి రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో, వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనం ...
## ఢీ కొట్టుకొని ప్రమాదం...
### ఇద్దరికీ తీవ్ర గాయాలు...
### గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరం...





వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 09: వీకోట మండలంలోని వీకోట కుప్పం ప్రధాన రహదారి నయారా పెట్రోల్ బంక్ సమీపంలో కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడినారు. స్థానికులు వెంటనే గమనించి 108 వాహనానికి సమాచారము ఇవ్వడంతో వారిని 108 వాహనం ద్వారా వీకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం ఒకరి పరిస్థితి ఆముదాలనకరంగా ఉండటంతో ఇద్దరినీ కుప్పం, పిఎస్ మెడికల్ కళాశాలకు తరలించినారు. ప్రమాదం జరిగిన వారిలో ఒకరు వీకోట మండలం జంగం గురువే పల్లికి చెందిన వ్యక్తిగాను మరొకరు కర్ణాటక కు చెందిన వ్యక్తిగా గుర్తించినారు. పూర్తి వివరాలు పోలీస్ దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన .....
## ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం
## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 09:కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కదిరివేలు కంగుంది పంచాయతీ రామగుట్ట చేన్లో అనారోగ్యం తో హాస్పిటల్ ఖర్చులకు గను సీఎంఆర్ ఎఫ్ కింద సుమారు ఒక లక్ష 53 వేల సీఎం సహాయనిది ద్వారా చెక్కును అందించడం జరిగింది.ఆనంద్ తిర్లబండ కంగుంది పంచాయతీ ప్రమాదవశాత్తు చేతికి గాయం అయినందువల్ల హాస్పిటల్ ఖర్చులకుగాను సీఎంఆర్ఎఫ్ కింద 53,000 రూపాయలు సీఎం సహాయనిది ద్వారా



చెక్కును అందించడం జరిగింది.షేక్ చాందిని సాహెపురం కంగుంది పంచాయతీ యాక్సిడెంట్ ప్రమాదం వల్ల హాస్పిటల్ ఖర్చులకు గాను సీఎంఆర్ఎఫ్ కింద సుమారు 78 వేల రూపాయలు సీఎం సహాయనిది ద్వారా చెక్కును అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుప్పంమండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ మహేంద్ర ఏవి రవి, కంగుంది పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు పాటుపడాలి

పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 09:సమాజ సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బెంగుళూ రుకు చెందిన రైజ్ బయోనిక్స్, పలమనేరు హెల్పింగ్ హాండ్స్, జాయినింగ్ ద డాట్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతి భావంతులకు కృత్రిమ అవయవాలను ఉచితంగా అమర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసన సభ్యులు నిర్వాహకులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవసేవే మాధవసేవగా భావించి ప్రతి ఒక్కరూ వారి వారి శక్తి సామర్థ్యాల మేరకు సమాజానికి దోహదపడాలన్నారు. అనంతరం 27 మంది లబ్ధిదారులకు ఆయన సర్టిఫికెట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బెంగు ళూరుకు చెందిన రైజ్ బయోనిక్స్ సీఈఓ అరుణ్, జాయినింగ్ ద డాట్స్ నిర్వహకులు ధనంజయ,శ్రీపురం సీతా రామయ్య, పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్ శివ,జ్ఞానేష్, శక్తి, లోకేష్ ,చీఫ్ మొబలైజేషన్ ఆఫీసర్ జయప్రకాశ్ నాయుడు,భవిత టీచర్స్ తో పాటు తులసినాథం నాయుడు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండండి...
## సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోండి...
## ఆరోగ్య సూత్రాలను పాటించండి
## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 09: ఎండలు మండుతున్న దరిమిలా.., వేసవి లో ప్రజలు అప్రమత్తంగా ఉండి..,ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ..తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ప్రజలకు సూచించారు. పెరికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిత్తూరులోని సి.యస్.ఐ.చర్చిలో ఉచిత ఆరోగ్య శిబిరా న్ని నిర్వహించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపును చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టి లో ఉంచుకొని మెడికల్ క్యాంపు నిర్వహిం చిన పెరికే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షు లు పెరికే వరప్రసాద్ ను ఈ సందర్భంగా ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందిం చారు. ఉచితంగా పరీక్షల నిర్వహించుకు న్న రోగులకు ఆయన మందులను పంపిణీ చేశారు. మారుతున్న కాలానుగుణంగాప్రతి ఒక్కరూ వైద్య పరీక్షల నిర్వహించుకొని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, సి.యస్. ఐ.చర్చ్ మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# దుర్గ గుడి భూముల లీజు పొడిగింపు వివాదం

విజయవాడ, : విజయవాడలో దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో ప్రధాన ప్రాంతంలో ఉన్న దాదాపు ఆరు ఎకరాల భూమి లీజు గడువు ముగియడంతో దానిని మరోమారు పొడిగించాలని లీజుదారుల నుంచి దేవాదాయ శాఖకు ప్రతిపాదనలు అందాయి. అందులో విద్యా సంస్థను నిర్వహిస్తుండటంతో మరో 50ఏళ్లకు పొడిగించాలని లీజుదారులు అభ్యర్థించారు.యాభై ఏళ్లగా నామమాత్రపు ధరతో ఉన్న దుర్గగుడి భూముల లీజును మరోసారి పొడిగించే ప్రతిపాదనకు దేవాదాయ శాఖ అభ్యంతం తెలిపింది. యాభై ఏళ్ల తర్వాత ఏమి జరుగుతుందో తెలియనందున ఆలయ భూముల్ని సమగ్రంగా సర్వే చేసి వాటిని శాశ్వతంగగా డిజిటల్ రూపంలో భద్రపరిచిన తర్వాత లీజు ప్రక్రియపై ముందుకు వెళ్లాలని ఆ శాఖ కార్యదర్శి కమిషనర్‌ను ఆదేశించారు.ఈ క్రమంలో దుర్గామల్లేశ్వర దేవస్థానం నుంచి పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలో 5.90ఎకరాల భూమిని లీజుకు తీసుకున్న సిద్ధార్థ అకాడమీ పేరిట లీజు పొడిగించాలని కొందరు అధికారులు, దేవాదాయ శాఖ అధికారులకు మౌఖికంగా సూచించారు. దీంతో లీజు ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఎస్టేట్స్, లీగల్ విభాగం క్షణ్ణంగా అధ్యయనం చేసి చట్ట ప్రకారం సాధ్యం కాదని తేల్చేశారు.యాభై ఏళ్లకు లీజును పొడిగిస్తే అప్పటికి 100ఏళ్లు పూర్తై యాజమాన్య హక్కుల్ని దేవస్థానం కోల్పోతుందని, భూమికి శాశ్వత యజమానులుగా లీజుదారులు అవుతారని అభ్యంతరం అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో లీజు గడువును తగ్గించి పొడిగించాలనే సూచనలు అందాయి. ఇప్పటికే 50ఏళ్లుగా లీజు కొనసాగుతుండటంతో లీజు పొడిగించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కొత్తగా మరోసారి లీజుకు తీసుకోవాల్సిందేనని కొత్త చట్టం ప్రకారమే లీజులు పొందాలని వివరణ ఇచ్చారు.ఈ క్రమంలో దుర్గగుడి భూముల లీజు వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చే బాధ్యత ఇంఛార్జి హోదాలో ఉన్న ఉన్నతాధికారి భుజాలకు ఎత్తుకున్నారు. పెద్దసార్ ఆదేశించారంటూ అధికారులపై ఒత్తిడి చేయడంతో లిఖిత పూర్వకంగా వివరణలు, ప్రతిపాదనలు ఇస్తే తప్ప తాము ముందుకు వెళ్లలేమని ఆ శాఖ అధికారులు తేల్చేశారు.దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం అవుతుండటంతో దేవాదాయ శాఖ చట్టానికి కొన్నేళ్ల క్రితం మార్పులు చేశారు. పాత చట్టంలో లీజుల పొడిగింపుకు అవకాశం ఉన్నా కొత్త చట్టంలో లీజు పొడిగింపు క్లాజ్ లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి.ఇప్పటికే 50ఏళ్లుగా లీజులో ఉన్న భూముల్ని మరోసారి పొడిగించడం ప్రస్తుత చట్టం ప్రకారం సాధ్యం కాదని, అలా చేయాలంటే క్యాబినెట్ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిందేనని చెబుతున్నారు. దేవాదాయ శాఖ భూమి లీజు వ్యవహారంపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తులో తలెత్తే న్యాయవివాదాలకు అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని భయపడుతున్నారు.ఈ క్రమంలో భూముల లీజు పొడిగించాలని ఒత్తిడి చేస్తోన్న అధికారినే ఏ నిబంధన ప్రకారం భూముల లీజు పొడిగించాలో ప్రతిపాదనలు పంపాలని దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. వ్యవసాయేతర భూమిగా వినియోగంలో ఉన్న భూమి విలువను ఎలా నిర్ణయిస్తారో కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఎకరాకు లక్షన్నర లీజుగా చెల్లిస్తుండగా 10శాతం పెంపుదలతో లక్షా 65వేలుగా లీజు ధరను ప్రతిపాదించడంపై కూడా దేవాదాయశాఖ అభ్యంతరం చెబుతోంది.చట్టంలో లీజు పొడిగింపు అవకాశం లేనపుడు బహిరంగంగా జరిగే ప్రక్రియలోనే భూమి ధరను ఖరారు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందులో విద్యా సంస్థలు కొనసాగుతుండటంతో బహిరంగ వేలాన్ని మినహాయించినా అద్దె ధరను మాత్రం మార్కెట్ ధరలకు అనుగుణంగా ఖరారు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.దేవాదాయ శాఖలో ఇన్‌ఛార్జి హోదాలో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి లీజు వ్యవహారంలో లిఖిత పూర్వకంగా ప్రతిపాదనలు చేయకుండా ముందుకు వెళ్లలేమని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. మౌఖిక ఆదేశాలను పాటిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు తాము బాధ్యత వహించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.ఈ క్రమంలో గతంలో కానూరు గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నంబర్ 282లో ఉన్న 12.39 ఎకరాల భూమిని యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని సిద్ధార్థ అకాడమీ 1997 నవంబర్ 25న కోరగా అప్పట్లో దేవాదాయ శాఖ లేవనెత్తిన అభ్యంతరాలను గుర్తు చేస్తున్నారు. దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో మార్కెట్ ధరలకు అనుగుణంగా లేకపోతే నష్టపోవాల్సి వస్తుందని చెబుతున్నారు.1975-76 భూమిని లీజుకు ఇచ్చినపుడు మొదటి ఆరేళ్లు రూ.6వేల రుపాయలకు లీజుకు ఇచ్చారని తర్వాతి పదేళ్లకు రూ.7వేలు, తర్వాత పదేళ్లు 8వేలు, ఆ తర్వాత పదేళ్లు 9వేలు, ఆ తర్వాత పదేళ్లు 10వేలు, ఆ తర్వాత ఏడాదికి రూ.11వేల అద్దె చెల్లించేలా యాభై ఏళ్లకు లీజుకు ఇచ్చినట్టు పేర్కొన్నారు.ప్రస్తుతం సిద్ధార్థ అకాడమీ పేరిట విజయవాడ మొగల్రాజపురంలోని సర్వే నంబర్ 76లో 8.22 ఎకరాలు, పటమట సర్వే నంబర్ 17లో 5.98ఎకరాల భూమి సిద్ధార్థ అకాడమీ పేరిట లీజుకు ఉంది. 2012 నాటికి ఈ భూముల విలువ రూ.176.34కోట్లుగా నిర్ధారించారు. పటమటలో ఉన్న భూమికి గజం రూ.30వేల చొప్పున రూ.86.83కోట్లు, మొగల్రాజపురంలో ఉన్న భూమికి గజం రూ.22,500 చొప్పున రూ.89.51కోట్లుగా ఉంది. ప్రస్తుతం ఈ విలువలు భారీగా పెరిగాయని దేవాదాయ శాఖకు వచ్చే ఆదాయం ఆ స్థాయిలో లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

# రజనీని అడ్డంగా బుక్ చేస్తున్న ఎంపీ

గుంటూరు, : వైసిపి నేతల విషయంలో టిడిపి నేతలు కొంతమంది కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు కొంతమంది టీడీపీ నేతలు గతంలో తమ ఇబ్బంది పెట్టిన నాయకుల విషయంలో వెనక్కు తగ్గడం లేదు. ఈ విషయంలో పల్నాడు జిల్లా ముందుంటుంది. నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు వర్సెస్ చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి విడుదల రజిని ల మధ్య వాతావరణం చినికి చినికి గాలి వానగా మారింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎంపీ కంటే మంత్రిగా ఉన్న రజిని పవర్ ఫుల్ గా ఉండేవారు.ఆమె మాటకు వైసీపీ అధిష్టానం వద్ద కాస్త వెయిట్ ఎక్కువగా ఉండేది. దీనితో రజిని ఆడిందే ఆట పాడిందే పాటగా ఉండేది. దీనికి తోడు అధికారులు కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమెకు పెద్ద ఎత్తున సహకరించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇలా సహకరించబట్టే ఐపీఎస్ అధికారులను అడ్డం పెట్టుకుని.. ఒక స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి ఏకంగా రెండు కోట్ల రూపాయలు రజనీ తీసుకున్నారు అనేది టీడీపీ ప్రధాన ఆరోపణ. ఇక రజనీ విషయంలో లావు కృష్ణదేవరాయలు ఇప్పుడు దూకుడుగా ఉన్నారు.ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. లావు కృష్ణదేవరాయలపై ఆరోపణలు చేసిన రజిని ఆ తర్వాత ఎంపీ ఇచ్చిన స్ట్రోక్ కి కంగుతిన్నారు. ఆమె మొదలు పెట్టారని తాను ఆపే ప్రసక్తే లేదని.. ఇది ఎక్కడ వరకు వెళు తుందో చూడాలంటూ లావు కృష్ణదేవరాయలు ఘాటుగా మాట్లాడారు. చాలెంజ్ కు తగ్గట్టు ఇప్పుడు రజిని వ్యవహారాలపై ఆయన దూకుడుగా వ్యవహరిస్తున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమె చేసిన అక్రమాలకు.. సంబంధించి నివేదికలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటుగా కేంద్ర ప్రభుత్వం పెద్దలకు కూడా ఇస్తున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా రైతుల భూముల విషయంలో ఆమె అనుసరించిన వైఖరి, పాల్పడిన అక్రమాలపై సాక్షా లతో సహా ఆయన ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఆమె మరిది గోపిని అడ్డం పెట్టుకొని ఆమె పెద్ద ఎత్తున చిలకలూరిపేట నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడ్డారు అనేది ఎంపీ ఆరోపణ. ఇప్పుడు వాటిని రుజువు చేసేందుకు పక్కా.. ఆధారాలతో ఆయన రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. తాజాగా చిలకలూరిపేటలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ లో కొంతమంది రైతులు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు కూడా చేసారు.రజినీ పై చర్యలు తీసుకోవాలని ఆమె మరిది గోపి పై కేసు నమోదు చేయాలని కోరారు. ఇలాగే మరికొన్ని కేసులు బయటకు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించిన వ్యవహారంలో ఏసీబీ అధికారులు గవర్నర్ అనుమతి తీసుకునే కేసు నమోదు చేశారు. దీనితో భవిష్యత్తులో రజనీకి ఇబ్బందులు తప్పవని.. ముఖ్యంగా లావు కృష్ణదేవరాయల నుంచి ఆమె మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని, ఇదే ఆమె రాజకీయ జీవితాన్ని నాశనం చేసినా ఆశ్చర్యం లేదంటూ కొంతమంది కామెంట్ చేస్తున్నారు.

## కిడ్నీ బాధితుడికి బాసటగా.....
## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ
### సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితుడికి ఆర్థిక సహాయాన్ని అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు



చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 09:పూతలపట్టు నియోజకవర్గం, బంగారు పాళెం మండలం, కుర్మాని పల్లె గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు మేకల శంకర్ రెడ్డి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు బాసటగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,06900 రూపాయల చెక్కును బుధవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో అందజేశారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలుస్తుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. కష్టాల్లో ఉన్న తమకు ఆర్థిక సహాయాన్ని అందించి, ఆదుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు కిడ్నీ బాధితుడు మేకల శంకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనసేన గూటికి జక్కంపూడి

రాజమండ్రి, : జక్కంపూడి కుటుంబం జనసేనకు దగ్గరవుతోందా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ కుటుంబానికి ఆదరణ తగ్గిందా? అందుకే పునరాలోచనలో పడ్డారా? వచ్చే ఎన్నికల నాటికి ఆ కుటుంబం అంతా జనసేన గూటికి చేరుతుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల జక్కంపూడి రాజా సోదరుడు గణేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ తో ఉన్న విభేదాలతోనే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కానీ తెర వెనుక వేరే వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా గణేష్ ను పంపించి.. పరిస్థితి చూసి మిగతావారు జంప్ చేసేందుకు ప్లాన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.గోదావరి జిల్లాల్లో జక్కంపూడి కుటుంబానికి సుదీర్ఘ రాజకీయ నేపథ్యం. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు జక్కంపూడి రామ్మోహన్ రావు. కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. 1989లో కడియం నియోజకవర్గం నుంచి తొలిసారిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1994 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 1999లో కడియం నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో అదే నియోజకవర్గంలో నుంచి గెలిచిన రామ్మోహన్ రావుకు రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవి దక్కింది. అయితే 2009లో అనారోగ్యంతో ఎన్నికలకు దూరంగా ఉండి పోవాల్సి వచ్చింది. రాజశేఖర్ రెడ్డి మరణంతో జక్కంపూడి కుటుంబం జగన్ వెంట నడిచింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరింది.2014లో రాజానగరం నియోజకవర్గ నుంచి జక్కంపూడి రాజాకు చాన్స్ ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఆ ఎన్నికల్లో రాజా ఓడిపోయారు. కానీ 2019 ఎన్నికల్లో మాత్రం రాజా గెలిచారు. అయితే రాజా సోదరుడు గణేష్ మాత్రం రాజమండ్రిలో ఉంటూ రాజకీయాలు చేసేవారు. ఆ సమయంలో ఎంపీ మార్గాని భరత్ తో ఆయనకు విభేదాలు నడిచాయి. అయితే ఈ విషయంలో మార్గాని భరత్ వైపు జగన్మోహన్ రెడ్డి బలంగా నిలబడ్డారు. 2024 ఎన్నికల్లో తనకు ఎంపీ బదులు ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని కోరారు భరత్. దీనికి జగన్మోహన్ రెడ్డి అంగీకరించారు కూడా. రాజమండ్రి సిటీ నుంచి అవకాశం ఇచ్చారు కూడా. ఇది ఎంత మాత్రం జక్కంపూడి కుటుంబానికి రుచించలేదు. అందుకే ఆ కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.అయితే ఇప్పటికిప్పుడు కుటుంబమంతా వేరే పార్టీలో చేరితే తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉంది. అందుకే ముందుగా గణేష్ జనసేనలో చేరుతారని తెలుస్తోంది. 2029 ఎన్నికలకు ముందు పరిస్థితుల కు అనుసరించి కుటుంబం మొత్తం ఒక నిర్ణయానికి రాబోతున్నట్లు సమాచారం. పైకి మార్గాని భరత్ తో ఉన్న విభేదాలతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పినట్లు చెబుతున్నా.. వచ్చే ఎన్నికల్లో టార్గెట్ చేసుకుని ఆ కుటుంబం పావులు కదుపుతున్నట్లు అర్థమవుతోంది. మరి ముమ్ముందు ఆ కుటుంబం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

## తీరానికి వాడేసుకుంటున్న కూటమి సర్కార్

కాకినాడ, : ఏపీ సీఎం చంద్రబాబు అంది వచ్చిన ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుకు సైతం ఆయన ప్రయత్నిస్తూనే ఉన్నారు. అటు కేంద్రం సైతం ఏపీకి అత్యంత ప్రాధాన్యమిస్తోంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల విషయంలో ఇప్పటికే దూకుడుగా ఉంది ఏపీ ప్రభుత్వం. కొద్ది నెలల కిందట విశాఖ కేంద్రంగా రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు ప్రధాని మోదీ. ఇప్పుడు ఉత్తరాంధ్రలో నేవీకి సంబంధించి యుద్ధ నౌకల కేంద్రంతో పాటు ఆయుధ డిపో ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఈ విషయంలో చంద్రబాబు అత్యంత చొరవ తీసుకుంటున్నారు. ఇండియన్ నేవీ కి భూములను కేటాయించి.. ఇక్కడ ఏర్పాటు అయ్యేలా కేంద్రాన్ని ఒప్పిస్తున్నారు.తూర్పు కోస్తాప్రాంతంగా విశాఖకు గుర్తింపు ఉంది. ఇప్పటికే నేవీ కార్యకలాపాలకు కేంద్రంగా మారింది విశాఖ నగరం. తూర్పు కోస్తా తీర పరిరక్షణకు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది మొదలు.. నావీ సేవలను విస్తృత పరుస్తూ వస్తోంది. అందులో భాగంగా దేశానికి అవసరమైన యుద్ధ నౌకల తయారీ కేంద్రం, ఆయుధ డిపోను ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి స్థలం అవసరం అని కేంద్రం కోరింది. దానికి భూమిని సమకూర్చే పనిలో పడింది చంద్రబాబు సర్కార్. ఈ రెండు ఏర్పాటు అయితే ఏపీకి జాతీయ పరంగా ప్రత్యేక గుర్తింపు దక్కినట్టే. ఉద్యోగ ఉపాధి అవకాశాలు సైతం మెరుగుపడే అవకాశం ఉంది.ప్రస్తుతం విశాఖ కేంద్రంగా తూర్పు కోస్తా నావికాదళం కొనసాగుతోంది. దేశంలోనే విస్తృత సేవలు అందిస్తోంది ఈ ప్రాంతీయ కార్యాలయం. ఇప్పుడు మరో ముందడుగు వేసింది. విశాఖకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాంబిల్లిలో యుద్ధనౌకల నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది నావికాదళం. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించింది. దీనిపై శరవేగంగా స్పందించింది చంద్రబాబు సర్కార్. అక్కడ భూముల ఏర్పాటుకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాంబిల్లిలో 32 యుద్ధ నౌకలు నిలిపేలా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036